ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 3-08-2025 పేజీలు : 6

బెజ్జూరు, ఆగస్టు 2: పాఠశాల స్థాయిలో వృత్తివిద్య కోర్సులను మరింతగా అందుబాటులోకి తీసుకరావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకు విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల లభ్యత, వృత్తివిద్యా కోర్సుల అధ్యయనానికి సామగ్రి అమర్చేందుకు తగిన వసతులు ఉన్న పాఠశాలలను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా 241 ఎంపిక చేసింది. ఇందులో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 11 పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలోని ఆసిఫాబాద్, చింతలమానేపల్లి, జైనూరు, కాగజ్‌నగర్, కెరమెరి, కౌటాల, పెంచికలపేట, రెబ్బెన, వాంకిడి పాఠశాలలను ఎంపిక చేశారు. మొత్తం 19 రకాల వృత్తివిద్య కోర్సులు అందుబాటులో ఉంచి పదో తరగతి వరకు ఉన్న పాఠశాలలకు వాటిలో రెండు కోర్సులను ఎంచుకోవాలని ప్రభుత్వం సూచించింది. పదోతరగతి పూర్తయిన తర్వాత స్వయం ఉపాధి కల్పించే జనాదరణ పొందిన కోర్సులు అందిస్తారు. ఇందుకు అర్హతలున్న బోధకులను నియమిస్తారు. విద్యార్థుల ఆసక్తి మేరకు అదే ఆవాసంలో లేదా సమీప పట్టణంలో మంచి ఆదరణ కలిగిన రెండు కోర్సులను ఎంచుకొని తమకు సమాచారం అందిస్తే అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుంది. పదో తరగతి కీలకం కావడంతో రెగ్యూలర్ తరగతుల బోధనకు అంతరాయం కలగకుండా అదనపు సమయంలో వృత్తివిద్య కోర్సులు నేర్పిస్తారు. పాఠశాల బోధనతో పాటు ప్రాక్టికల్ తరగతులు నిర్వహిస్తారు. వ్యవసాయానికి సంబంధించిన కోర్సుల్లో క్షేత్ర సందర్శన కూడా ఉంటుంది.

స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా కోర్సులను ఎంపిక చేసుకునే బాధ్యత ఆయా పాఠశాలల ఉపాధ్యాయులదే. పదో తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో రెండు దశల్లో వృత్తివిద్య బోధిస్తారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు లెవల్-1పేరిట ఏదైనా కోర్సు నేర్చుకోవాలని మానసికంగా సిద్ధం చేస్తారు. రెండో దశలో విద్యార్థులు కిందటి తరగతిలో పేర్కొన్న కోర్సుకు తగిన శిక్షణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ముగిసే నాటికి విద్యార్థులు నేర్చుకున్న అంశంలో పట్టు సాధించేలా శిక్షణ ఇస్తారు. మిగతా రెండు దశలను ఇంటర్ వరకు ఉన్న విద్యా సంస్థల్లో అమలు చేస్తారు.

- ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తివిద్య
- కొత్తగా 19 కోర్సులు ప్రారంభం
- స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా బోధన
- జిల్లాలో 11పాఠశాలల్లో అందుబాటులో కోర్సులు



# 'ఉపాధి' చదువులు

## జనగామ కోర్టులో క్యాంటీన్ ప్రారంభించిన హైకోర్టు జడ్జి

సత్వర న్యాయంలో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకుగాను న్యాయవాదులు సహకరించాలి

హైకోర్టు జడ్జి, జనగామ పోర్ట్ పోలియో జడ్జి జూకంటి అనిల్ కుమార్



6

3



## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రైతులు సాగునీటి కొరతతో ఇబ్బంది పడొద్దు - చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్థాం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్

**- మరిపెడ సిఐ రాజ్ కుమార్**



**మరిపెడ,ఆగస్టు02(ప్రజాజ్యోతి):** శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ అన్నారు.శనివారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాల న్నారు.గంజాయి,ఇతర మత్తు పదార్ధాల నివారణ అందరి బాధ్యత అన్నారు.యువత గంజాయి,మత్తు పదార్ధాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.ద్విచక్ర వాహనదా రులు హెల్మెట్ ధరించాలని సూచించారు.ఎవరైనా భూకబ్జాలకు, భూ సంబంధిత గొడవల్లో పాల్గొని అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్ప దంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 32 బైక్‌లు సీజ్ చేశారు. బెల్టుషాపుల్లో తనిఖీలు చేసి రూ.10500 విలువ గల మద్యం సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్సై సతీష్,సిరోలు ఎస్సై,చిన్నగూడూరు ఎస్సై,40 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవ వేడుకలు

**నర్సంపేట/ప్రజాజ్యోతి:** నర్సంపేట పాకాల మహిళా బ్యాంకులో స్నేహితుల దినోత్సవం సందర్భంగా అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ ఈ లోకంలో తల్లితండ్రుల తర్వాత స్వచ్ఛమైన ప్రేమను పంచేది స్నేహితులే అని అన్నారు. కష్టసుఖాల్లో తోడుండి మంచి చెడులను ఆలోచింపజేసే స్నేహితులను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, డైరెక్టర్ గొర్రె రాధా, గండు శ్రీదేవి వనజ మంజుల మాణిక్యం స్పందన కీసర విజయతోపాటు పలువురు పాల్గొన్నారు.



## శ్రీ మహాత్మా హై స్కూల్ లో ఘనంగా బోనాల సంబురాలు

**రాయపర్తి,ఆగస్టు 2 , ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాత్మా హై స్కూల్ లో శనివారం ముందస్తు బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజు వేషాలు శివశసత్తులు, మైసమ్మ, మారెమ్మ ,వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆటపాటలతో పాఠశాల నుండి మారెమ్మ వరకు బోనాలు ఎత్తుకొని పోయి దేవత దర్శనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు డాన్సులతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలు పట్లఅవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూనామని తెలంగాణ పండగలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టరూ కుంట రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని పండుగల సమయంలో ఏవిధంగా ఉంటారో ఎలా చేయాలో వివరించారు విద్యార్థులులను అభినందించారు .ఈ కారక్రమాలో పాఠశాల ఇంచార్జ్ కిరణ్ ఉపాధ్యాయులు దయాకర్ పండరినాద్ రవీందర్ మహేందర్ కపిల్ స్మిజ అనితా అరుణ సుమలత సంజన పైన్నిక గౌతమి షమ్మీ రజత మాధవి తదితరులు పాల్గొన్నారు.




## చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి- గూడూరు సందీప్

**నర్సంపేట/ప్రజాజ్యోతి:** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు మెమోరండం ఇవ్వడం జరిగింది.ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపైన వీధి వ్యాపారం చేస్తున్న పండ్ల, కూరగాయల దుకాణాలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని,అట్టి షాపులను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి,ఇవ్వడము లేదా నిరుపయోగంగా ఉన్న అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చడమైన లేదా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరి గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడం లేదా బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి,వారి జీవన ఆధారం కోల్పోకుండా శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా, కూరగాయల వ్యాపారనికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్నీ కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్లింగ్ లో వారికి స్థలం కేటాయించి వీధి వ్యాపారులను రోడ్డు మీద పడకుండా చూడాలని కోరడం జరిగింది.అంతేకాక దుకాణ సముదాయంలో మీరు చేసే సెట్ బ్యాక్ ఏదైతే ఉందో ధనవంతుల, రాజకీయ ఒత్తుడులకు లొంగకుండా చేయాలని



కోరడం జరిగింది.ఎలాంటి రాజకీయ ఒత్తులు లేకుండా మీరు కంకణ బద్దులై ఉన్నటువంటి,ఈ కార్యక్రమాన్ని నర్సంపేట రూపురేకలు, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునికరంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ సీనియర్ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కార్యదర్శి చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి నిశాంత్ యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**టేకుమట్ల ఆగస్టు 2 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని వెలిశాల సెక్టార్ అంగన్వాడి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా తల్లిపాల వారోత్సవకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 మంది అంగన్వాడీ టీచర్లతో తల్లిపాల ప్రాముఖ్యతను తలపించే విదంగా ఫ్లెక్సీ తో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో గర్భిణి స్త్రీలు వెలిశాల పి.హెచ్.సి డాక్టర్ ఆశాజ్యోతి,కార్యదర్శి మౌనిక లకు ఘనంగా సీమంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన మాట్లాడుతూ ఆగస్టు 1నుండి 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాలవారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.గర్భిణీ స్త్రీ బిడ్డకు జన్మనివ్వగానే తల్లికి వచ్చే ముర్రుపాలను బిడ్డకు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి అంటూ వ్యాధుల బారిన పడకుండా తోడ్పడుతుందని, ఒకవేళ ఏదైనా అంటువ్యాధి కి లోనైనప్పుడు ముర్రుపాలలో తట్టుకునే శక్తి ఎక్కువగా ఉంటుందని అన్నారు.శిశువు జన్మించినప్పటి నుండి 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలని,ఆ తర్వాత తల్లిపాలతో పాటు పిల్లలకు బాలమృతం తినిపించాలని,దీనివల్లపిల్లలుశారీరకంగా, మానసికంగాదృఢంగా




ఉంటారని తెలియజేశారు.అనంతరం డాక్టర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకుని డాక్టర్ పర్యవేక్షణలో అన్ని రకాల వ్యాక్సిన్ లను తీసుకుంటూ,మెరుగైన ఆహారాన్నిస్వీకరించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు డెలివరీలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోహెల్త్‌డిపార్ట్మెంట్‌సూపర్వైజర్ విజయలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు రాజా మోహన్,అంగన్వాడి టీచర్లు,ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాళ్ల సొంతింటి కల నెరవేరేనా

**- అర్హులకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు**

**- మండల అధికారుల నిర్లక్ష్యంతో పేదలకు అన్యాయం**

**- బీఎస్పీ మండల అధ్యక్షులు గణేష్ చారి**

**వెంకటాపురం,ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలు జరిగాయని,నిజమైన అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లు కేటాయించడంతో నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పి)వెంకటాపురం మండల అధ్యక్షులు గణేష్ చారి శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)కు వినతి పత్రం అందజేశారు.మొదటి లిస్టులో వెంకటాపురం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన పేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు వారిని నమ్ముకున్న నాయకులకు గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇండ్లు పొందిన వాళ్లకు కూడా ఇచ్చారని ఆరోపించారు.మండలంలో ఎంపీడీవో,పంచాయతీ సెక్రటరీల నిర్లక్ష్యం కారణంగానే నిజమైన అర్హులు ఇందిరమ్మ ఇండ్లు పొందలేకపోయారని పేర్కొన్నారు.ఈ



విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దీనిపై ప్రత్యేక కమిటీ వేసి అనర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను రద్దుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని కోరారు.

## గ్రేస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ల పంపిణీ

### - హాజరైన ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

**వాజేడు, ఆగస్టు 02, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో మండలంలోని మోరుమూరు, బిజినేపల్లి, దూలపురం, ఇప్పగూడెం, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి, చేరుకూరు, సారంగపురం, కడేకల్, కృష్ణాపురం, టెకులగూడెం, చంద్రుపట్ల, పెద్దగొల్లగూడెం, పేరూరు కొత్తూరు, చిన్నగొల్లగూడెం, ధర్మవరం, అయ్యవారిపేట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 5 వందల మంది నిరు పేద విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలను ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు చేతులమీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




మారుమూల గిరిజన గ్రామాలలో పేద విద్యార్థులకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమని, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మిక సంఘం నాయకులను సన్మానించిన తీన్మార్ మల్లన్న టీం జిల్లా ఇంచార్జ్ రవి పటేల్.

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఆగస్టు 2:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,భూపాలపల్లి మునిసిపాలిటీ అవుట్సోర్సింగ్ కార్మికుల ఎన్నికలు శనివారం జరిగాయి .ఈ యొక్క ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షులు సంకటి సదానందం ,ఉపాధ్యక్షులు కల్లేపల్లి తిరుపతి ,చీఫ్ సెక్రటరీ నంగావత్ రాజేందర్ జాయింట్ సెక్రెటరీ బండి రాజబాబు ,గౌరవ అధ్యక్షులు బండారి బాబు గౌరవ అధ్యక్షులు నన్నెపు ప్రకాష్ మహిళా సభ్యులుఅల్లూరి మంజుల ,ఏకు సునీత లను,తీన్మార్ మల్లన్న బీసీ జేఏసీ టీం జిల్లా ఇంచార్జి రవి పటేల్ శాలువాతో సత్కరించారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ, గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు .తోటి కార్మికుల అభ్యున్నతి కోసం పనిచేసుకుంటూ ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించాలని తీన్మార్ మల్లన్న టీం మీ తోటి ఎల్లవేళలా ఉంటుందని కార్మికులకు అండగా వారి సమస్యల



కోసం బీసీ జేఏసీ కృషి చేస్తుందని రవి పటేల్ హామీ ఇచ్చారు .భూపాలపల్లి మున్సిపాలిటీలో రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ ఎన్నిక జరుగుతుంది. గెలిచినవారు ఓడినవారు సమన్వయంతో పనిచేస్తూ ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు నాంది అని రవి పటేల్ అందరికీ అభినందనలు తెలియజేశారు.

## విజయ డెయిరీని సందర్శించిన

# పరకాల ఎమ్మెల్యే రేవూరి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 02,(ప్రజా జ్యోతి):** శనివారం హనుమకొండ ములుగు రోడ్డు సమీపంలో గల విజయ తెలంగాణ డెయిరీని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డెయిరీ ప్రధాన కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలు, ఉత్పత్తి సామర్థ్యం, నాణ్యత నియంత్రణ విధానాలు మరియు విస్తరణ ప్రణాళికల గురించి సమగ్రమైన వివరణను అడిగి తెలుసుకున్నారు. దామెర మండలం లో నూతన పాల డైరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నూతన డైరీ టెక్నాలజీకి అనుగుణంగా పాల డైరీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. పాలకుల సహకారం ద్వారా డెయిరీ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించారు.డెయిరీ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డి ఆర్ డి ఓ మేన శ్రీనివాస్ , వరంగల్ డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, విజయ తెలంగాణ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డా శ్రవణ్ కుమార్ కుమార్, డెయిరీ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.




## అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
### మున్సిపాలిటీ అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే





**పరకాల, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. శనివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. 19వ వార్డు పరిధిలోని పాత సిఎంఎస్ గోదాం వద్ద,14 వ వార్డు పరిధిలోని పాత మసీద్ వాడ, గంధ్ర వాడలో జరుగుతున్న డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. 14 వ వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా అంచలవారిగా నగరాన్ని తలపించేలా సుందరీ కరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. సుమారు 24 కోట్లతో పరకాల పట్టణ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజారెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మున్సిపాలిటీ ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి చల్లని చూపు ప్రజలందిపై ఉండాలి

### పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్న
### టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి ఆగస్టు 2( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయాన్ని శనివారం రోజు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్. అమ్మవారినీ దర్శించుకున్నాక హింగే భాస్కర్ మాట్లాడుతూ. పవిత్ర మైనటువంటి శ్రావణమాసంలో పెద్దమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తూ అమ్మవారి అనుగ్రహం ప్రజలందరి మీద ఉండాలని, రైతులందరూ సంతోషంగా ఉండే విధంగా అమ్మవారి చల్లని చూపు ఉంటుందని, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని పాడి పశువులు అభివృద్ధి సంపూర్ణంగా జరుగుతుందని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లుతారని అమ్మవారి పైన సంపూర్ణ విశ్వాసంతో భక్తి శ్రద్ధలతో వేడుకోవాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పులింటి సుధాకర్, సంపత్ ,వెంకటస్వామి,శ్రీనివాస్, గోషిక నాగరాజ్,తిరుపతి, రవి పులింటి రాములు, జి కుమార్, పెండ్యాల కొమురయ్య, అనిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులకు పంగనామాలు

- కలెక్టర్,ఎమ్మెల్యే,సిసి వచ్చి సర్వే చేసిన ట్రిబుల్ ఐటీ ఏమైంది - మూడు జిల్లాలను కలిపేనడి చౌరస్తాలో కారు చీకట్లు
- హైమాక్స్ లైట్స్ ప్రారంభనికి నోచుకోని పరిస్థితి - మండల సుందరీకరణ పనులు ముందుకు సాగడంలేదు
- ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లడానికి సైన్ బోర్డ్స్ లేవు
- సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో ఇంకా జాప్యం - మంచినీటిని సప్లై చేసే పైపులు పగిలిపోయాయి
- చిరు వ్యాపారులకు కాంప్లెక్స్ కట్టిస్తామన్న మీ మాట ఏమైంది - బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్.




**ఎల్కతుర్తి ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశము ఏర్పాటు చేసి అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ జోరు తగ్గింది బోరుకు వచ్చింది కాబోలు, ఎల్కతుర్తి మండల కేంద్రములో కూడలి నిర్మాణ పనులు వేగం తగ్గింది అని మండలంలో అభివృద్ధి కార్యకలాపాల చురుకుతనం తగ్గి సుందరీకరణ పనులు ముందుకు సాగడం లేదనిమూడు జిల్లాలను కలిపే నడి చౌరస్తాలో కారు చీకట్లు కమ్ముకున్నాయి, వున్న లైట్స్ తీసేసి అభివృద్ధి అని హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసిన ప్రారంభనికి నోచుకోని పరిస్థితివుంది. చికట్లో ప్రజలు నాన ఇబ్బందులు పడుతూ తిరుగుతున్నారని, కనీసం మండలంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లడానికి దారిని చూపించే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చెయ్యక పోవడంతో ప్రయాణికులకు ఇబ్బంది గా మారిందని కొత్తగా ఈ దారిలో వచ్చేవాళ్ళు గమ్యం ఎటు వెళ్లాలో తెలియక సతమత మావుతున్నరని,సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో ఇంకా జాప్యం తో వర్షంవల్ల నీరు మొత్తం రోడ్ల మీదకు వచ్చి గ్రామ ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని డ్రైనేజీలు తీసే క్రమంలో ధ్వంసమైన మంచినీటిని సప్లై చేసే పైపులు పగిలిపోయి ఎల్కతుర్తి గ్రామ ప్రజలు త్రాగునీటి కొరత కూడా ఎదుర్కొంటున్నారు, ట్రిబుల్ ఐటీ కోసం మడిపల్లె దారిలో ఉన్న అసైన్ భూములను సర్వే చేయడం జరిగింది. ఈ సర్వే కోసం కలెక్టర్,ఎమ్మెల్యే,సిసి వీళ్ళందరూ వచ్చి సర్వే చేసి భూసేకరణ చేసి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ట్రిబుల్ ఐటీ ఊసే లేదు అసలు ట్రిబుల్ ఐటీ ఎల్కతుర్తి మండలానికి వస్తుందా,ట్రిబుల్ ఐటీ అందని ద్రాక్షేనా అని చింతలపల్లె గ్రామ ప్రజలు ట్రిబుల్ ఐటీ మీద ఎన్నో ఆశలు పెట్టుకొని పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని వాళ్లకు పని ఉపాధి కలుగుతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. మండలం కేంద్రం నుండి ట్రిబుల్ఐటీ ఇంకా ఎక్కడికి తరలించారా అని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. నిరుద్యోగుల నుదుటున రాజీవ్ యువ వికాసం పేరుతో పంగనామాలు, నిరుద్యోగులకు వ్యాపారం చేసుకోవడానికి రుణాలు ఇస్తామని ప్రతి ఒక్క నిరుద్యోగి వ్యాపారం చేసుకోవాలని చెప్పిన ప్రభుత్వం ఇవాళ నిరుద్యోగులను యువ వికాసాన్ని మర్చిపోయింది.ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న చిరు వ్యాపారులకు కాంప్లెక్స్ కట్టిస్తామన్న మీ మాట ఇప్పటివరకు నెరవేరలేదు, చిరువ్యాపారాలు,కూరగాయలు అమ్ముకునే వాళ్ళు రోడ్ల మీద బండ్లు పెట్టుకొని జీవనోపాధి వెల్లదిస్తున్నారు. ఎవరిని అడగాలో దిక్కుతోచని ప్రభుత్వ పరిపాలనలో బోరుణ విలపిస్తున్నారు. ఇది కూడా మీ కంటికి కనబడడం లేదా ఇప్పటికైనా వాళ్ళకి తగు న్యాయం చేసి కాంప్లెక్స్ కట్టించాలని భారతీయ జనతా పార్టీ తరఫున మీకు మీ బాధ్యతలను గుర్తు చేస్తున్నాము. ఇప్పటికైనా మీరు ఎల్కతుర్తి అభివృద్ధికి పాటుపడతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఒకవేళ దున్నపోతు మీదవానపడినట్లుపాలకులు అభివృద్ధినీ మరచిన రోజు మేముధర్నాలుచేసైనఅభివృద్ధి సాధించు కుంటామనితెలియజేస్తున్నాం.పైరవీలు మానుకొని ప్రజాపాలన అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ అందేలా చూడాలని ప్రజల తరఫున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆడెపు శ్రీ వర్ధన్, కోడం రమేష్, మాజీ సర్పంచ్ కుడుతాడు రాజు, సుకిన్ సుధాకర్, శ్యాంసింగ్ సల్పాల కిరణ్,దేవా రావు, మన్తుర్తి తిరుపతి, బొక్కలపాటి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులు ఉంటే ఇంటర్నల్ కమిటీలో ఫిర్యాదు చేయవచ్చు




**హసన్పర్తి,ఆగష్టు-02(ప్రజాజ్యోతి):** పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కల్పించేందుకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో హసన్పర్తి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు జరిగింది.జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి మాట్లాడుతూ మహిళలు పని ప్రదేశంలో ఏవైనా లైంగిక వేధింపులు ఎదుర్కొంటే ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మహిళలు భయపడకుండా, స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించేందుకు ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే, కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన 'షీ-బాక్స్' పోర్టల్ ద్వారా కూడా ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్‌తో ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఏపీఓ విజయలక్ష్మి, డీఎంసీ కళ్యాణి, జీవన్ స్వర్ణలత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 02,(ప్రజా జ్యోతి):** హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించవద్దు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జనగామ పట్టణం లోని సుదర్శన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ వివరాలను, ఇప్పటివరకు జరిగిన అమ్మకం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా విషయం లో రైతులకు ఇబ్బంది కలిగించవద్దని జిల్లాలో సాగు కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన కార్యక్రమం నిర్వహణ




**వరంగల్ సిటీ, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** నగరంలోని స్టేషన్ రోడ్డు లో గల క్రిష్ణా కాలేజీలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు న్యాయవిజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజ మరియు స్థానిక ఇంతేజార్గంజ్ పోలీస్ లు ఉమ్మడిగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బాల్యవివాహాలు ఇంకా అనేక చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థి దశలో న్యాయ చట్టాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ఎంతగానో దోహద పడతాయని న్యాయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ కోర్టులో క్యాంటీన్ ప్రారంభించిన హైకోర్టు జడ్జి

**సత్వర న్యాయంలో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకుగాను న్యాయవాదులు సహకరించాలి**

**హైకోర్టు జడ్జి, జనగామ పోర్ట్ పోలియో జడ్జి జూకంటి అనిల్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** సత్వర న్యాయంలో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకుగాను న్యాయవాదులు సహకరించాలని హైకోర్టు జడ్జి, జనగామ పోర్ట్ పోలియో జడ్జి జూకంటి అనిల్ కుమార్ అన్నారు. శనివారం జనగామ జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన క్యాంటీన్, జిరాక్స్ సెంటర్ ను ఆయన ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. వృత్తి పరంగా ఎదురయ్యే సవాళ్ళని ఎదుర్కొనే క్రమంలో కలిగే ఒత్తిడిని కోర్టు ఆవరణలో వదిలిపెట్టి ఇంటికి ప్రశాంతమైన మనసుతో వెళ్లాలని న్యాయవాదులకు సూచించారు. బార్ -బెంచ్ సమన్వయంతో పనిచేసి కేసులను స్పీడి డిస్పోజల్ చేయడంలో సహకరించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ లో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న కోర్టు నిర్మాణ పనులకు పరిపాలన అనుమతులు త్వరలోనే రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ, జిల్లా కలెక్టర్



రిజ్వాన్ బాషా షేక్, సీనియర్ సివిల్ జడ్జిలు విక్రమ్, సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి శశి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దండబోయిన హరి ప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ప్రసాద రావు, జాన్ రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, డిఫెన్స్ న్యాయవాది మంచాల రవీందర్, కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూభారతిలో పట్టా వస్తుంది

**-భూభారతి రూపకర్త ఎం.సునీల్.**

**బయ్యారం, ఆగస్టు 2. ప్రజా జ్యోతిః** సాగు న్యాయ యాత్రలో భాగంగా రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్ సారథ్యంలో 'లీఫ్స్' సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చెయ్యడమే లక్ష్యంగా రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతుకు భూభారతి చట్టం ద్వారా పట్టాలు వస్తాయని రైతులు ఎవరు అధైర్యపడవద్దని భూ భారతి రూపకర్త ఎం.సునీల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం మండల తాహశీల్దార్ నాగరాజు,వ్యవసాయ శాఖ అధికారి రాంజీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు రాష్ట్ర ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులు లింగయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.అనంతరం సదస్సును ఉద్దేశించి వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు సునీల్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు చేసేందుకు గత 20 సంవత్సరాల నుండి నిర్విరామంగా కృషి చేస్తున్నామని,గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాలం నుండి దీనిపై రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన అనతి కాలంలోనే వ్యవసాయ శాఖకు కమిషన్ వేసి రైతుల సాధక బాధలను తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.గతంలో ఇలాంటి కమిషన్లు ఏ ప్రభుత్వాలు వేయలేదని దేశంలో పంజాబ్ రాష్ట్రం తర్వాత మన రాష్ట్రంలోనే రైతు కమిషన్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు.రైతు అనుబంధ శాఖలు, విత్తన మార్కెటింగ్ ఎరువులు వాటిపై అనేక చట్టాలు ఉన్నాయని ఈ చట్టాల వలన రైతులకు లాభం చేకూర్చాలని,ప్రతి రైతుకు భూపట్టాలు సర్వే ఆధారంగా పంపిణీ చేసి అసలైన రైతులకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు.రైతులు అడిగిన ప్రశ్నలకు భూ భారతి సునీల్ సమాధానమిచ్చారు.రాష్ట్రంలో 1,25,000 ఎకరాలు భూమిలేని



వారికి పట్టాలు పొంది,అక్రమంగా కొంతమంది రైతుబంధు తీసుకుంటున్నారని భూమి ఉన్న రైతులకు పట్టాలు లేవని,ధరణిలో అంత మాయ జరిగిందని అన్నారు.ఇలాంటి వాటికి పరిష్కార మార్గం చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కమిషన్ ద్వారా మీకు సేవలందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,ఇల్లేందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,లీఫ్ సంస్థ ప్రతినిధులు,గున్నా రాజేందర్ రెడ్డి,భూదన్ బోర్డు మాజీ చైర్మన్,వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ ఓఎస్డి హరిప్రసాద్,ఏఎంసి చైర్మన్, న్యాయవాదులు అభిలాష్, వాసం ఆనంద్,ప్రవీణ్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,సురం సుధాకర్ రెడ్డి,తిరుమల చంద్రా రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,తొట్టి కృష్ణ,రసమళ్ళ నాగేశ్వరావు,కడియాల వెంకటరామయ్య, వ్యవసాయ శాఖ ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో పసరగొండ రవి ని శాలువాతో సన్మానించిన.

**టి డి వి వి. జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య.**

**నల్లబెల్లి, ఆగస్టు 2( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంల శనివారం నల్లబెల్లి మండలఎంపీడీవో.గాబాధ్యతలు స్వీకరించిన పసరగొండ రవి.ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగాసన్మానించి. స్వీట్లుమిఠాయిలుపంపిణీ చేసిన తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య దళిత సంఘాల బాధ్యులు ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించాలనిమండలంలోని వివిధ పనుల నిమిత్తం విచ్చేసినటువంటి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను



నిరుపేదలైనటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ కమ్యూనిటీ వారికి విరివిగా సేవలందించాలని తద్వారా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఎంపీడీవో కి విజ్ఞప్తి చేయననేది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విష్ణు.శ్రావణ్. గంగాధర్. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ కల్లేపల్లి రఘువరన్. ఎర్రబెల్లి కాంతారావు. టిడిపి జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ





**గార్ల,ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** జాతీయస్థాయి బాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు గార్ల మండలం జీవంచిపల్లి గ్రామానికి చెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారుడు ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ ఎంపిక అయ్యారని మహబూబాబాద్ జిల్లా బాస్కెట్ బాల్ కోచ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, గత నెల జూలై 24న గద్వాల్ జిల్లాలో జరిగిన అండర్ జూనియర్స్ 18 విభాగంలో గార్ల మండలం నుండి బాస్కెట్ బాల్ అసోసియేషన్ నుండి గార్ల బాస్కెట్ బాల్ కోచ్ రెడ్డిమల్ల ఉమేష్ తీసుకుని వెళ్లిన బాస్కెట్ బాల్ క్రీడాకారుడు ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ ఉత్తమ ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు.గతం లో కూడా అమృతసర్ లో జరిగిన జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుండి ఖమ్మం టీం కి కెప్టెన్ గా వ్యవహరించి తనకంటూ ఒక ప్రత్యేకత గుర్తింపు తెచ్చుకున్నాడు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారుడు ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ మాట్లాడుతూ తన తండ్రి ఉప్పరీ శ్రీనివాస్ స్వతహాగా బాస్కెట్ బాల్ క్రీడాకారుడు కావడం తో కొత్తగూడెం లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బాస్కెట్ బాల్ లో కఠిన శిక్షణ ఇవ్వడం వల్లనే సాధ్యపడింది అని అన్నారు. జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ లో ఎంపికైన సందర్భం గా గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చలమల నటేష్ (సీ.ఐ), గార్ల ఎస్ఐ షేక్ రియాజ్ పాష, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, డి వై ఎస్ ఓ జ్యోతి లు గార్ల పట్టణ ప్రముఖులు అభినందించారు, ఈ సందర్భంగా గార్ల మండల బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ బాస్కెట్ బాల్ క్రీడాకారుల పట్ల మక్కువతో సరియైన వసతులు లేకున్నా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో గార్ల క్రీడాకారులు గుర్తింపు తెచ్చుకుంటున్నారని గార్ల హైస్కూల్ ఆవరణలో ఉన్న బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణంలో సి.సి కోర్టుకు క్రీడా ప్రముఖులు పట్టణ ప్రముఖులు సహకరించి సి.సి నిర్మాణం చేయాలని కోరారు, గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్: వి.రామన్న, వైస్ చైర్మన్: హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు సెక్రెటరీ: సూత్రపు జయశంకర్, వైస్ ప్రెసిడెంట్: కత్తుల ప్రశాంత్, తోడేటి రాము, గిన్నారపు శేఖర్ జాయింట్ సెక్రెటరీ:ఉప్పరి శ్రీనివాస్, బుర్ల చంద్రశేఖర్, రెడ్డిమల్ల ఉమేష్(కోచ్), ట్రెజరరీ: రావుక ఆసీస్ జెన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్: అలవాల పవన్ సుమంత్, గద్దపాటి నరసింహారావు,జిల్లా నాగరాజు, మహేష్,యేషమల్ల రాజశేఖర్, నాగరాజు,ఇజాస్,సీనియర్ క్రీడాకారులు వినోద్,సుమన్,చక్రవర్తి,సాయి లు జాతీయ స్థాయికి ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆగస్టు మొదటి వారం తల్లిపాల వారోత్సవాలు

**పరకాల, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి):** ఆగస్టుమొదటివారంతల్లిపాలవారోత్సవాలు జరుపుకుంటున్నాము పరకాల సెక్టర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారిని స్వాతి, సూపర్వైజర్ రోజా రాణి వెళ్లి అక్కడ ఉన్న మదర్స్ కి తల్లిపాల ప్రాముఖ్యత గురించి మురిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ప్రతి అంగన్వాడి సెంటర్ లో కూడా తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు ప్రణాళిక పరంగా జరుపు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సునంద, మాధవి కవిత పాల్గొన్నారు.

